

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న దృశ్యం

# 'మునిపల్లె' సాహిత్యం ఆదర్శనీయం

పెనుగొండ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మునిపల్లె రాజు తెలుగు సాహిత్యం భవిష్యత్తుతరానికి ఆదర్శనీయమని ఎస్వీకేపీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కె. రామచంద్రరాజు అన్నారు. పెనుగొండలోని ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో కేంద్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలుగు విభాగం ఆధ్వర్యంలో కథకుడు, కవి మునిపల్లి రాజు శత జయంతి ఉత్సవం ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యక్షుడు టి. నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మునిపల్లి కుమార్తె కె.లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ తన తండ్రి శత జయంతి ఉత్సవం పుణ్యక్షేత్రమైన పెనుగొండలో జరగడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు సాహితీ అకాడమీ సలహా మండలిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న మృణాళిని మునిపల్లె రాజు రచనలు ఆదర్శనీయమన్నారు. రచయిత వాడ్రేవు చిన వీరభద్రుడు మాట్లాడుతూ రాజు మానవీయ కవి అన్నారు. కన్వీనర్ రంకిరెడ్డి రామ్మోహనరావు, ఎన్డీవీ వర ప్రసాద్ అతిథులను సన్మానించారు. అధ్యాపకులు సురేష్, సుబ్బారావు వందన సమర్పణ చేశారు.